డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు

నియామక పత్రాలను తీసుకునేందుకు వచ్చిన అభ్యర్థులు

సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 15 : డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు మంగళవారం రాత్రి ఉన్నతాధికారులు నియామక పత్రాలను అందించారు. వారు నేటి నుంచి 15 రోజులలోపు ఎప్పుడైనా విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 325 మంది ఉపాధ్యాయులకు రాత్రి 10 గంటల వరకు నియామక పత్రాలు అందించారు. ఉద్యోగ పత్రాలు అందుకొని అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేశారు.

మధుసూదనాచారికి మాజీ ఎంపీ బడుగుల శుభాకాంక్షలు

శాసనమండలి ప్రతిపక్ష నేతగా ఎన్నికైన సిరికొండ మధుసూదనాచారిని శాసనమండలిలోని తన చాంబర్‌లో మంగళవారం మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

● బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నవీన్

పంట నష్టపోయిన పొలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్ల, అక్టోబర్ 15 : వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని వైకుంఠాపురం రెవెన్యూ పరిధిలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన అంకిరెడ్డి పున్నమ్మ పొలాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. బీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి, రామస్వామి, రైతులు నూకల సత్యనారాయణ రెడ్డి, అంకిరెడ్డి సోమయ్య, సైదులు, పున్నమ్మ పాల్గొన్నారు.

మా ఊరుకు రోడ్డు వేయండి

● ప్రభుత్వానికి లేఖ రాసిన చిట్టిప్రోలు గూడెం గ్రామస్తులు

చిత్తడిగా మారిన నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల – ముత్యాలమ్మ కుంట రోడ్డు

నేరేడుచర్ల, అక్టోబర్ 15 : ప్రభుత్వాలు మారిన తమ గ్రామ రోడ్డు పరిస్థితి మారడం లేదని మండలంలోని దిర్శించర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చిట్టిప్రోలు గూడెం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులు ప్రభుత్వానికి లేఖ రాశారు. దిర్శించర్ల గ్రామం నుంచి ముత్యాలమ్మ కుంటకు సుమారు 3 కిలోమీటర్ల దూరం ఉంటుంది. మార్గమధ్యలోనే చిట్టిపోలు గూడెం గ్రామం ఉంటుంది. అటు మిర్యాలగూడకు ఇటు నేరేడుచర్లకు రావాలంటే ఈ దారే దిక్కు. కానీ ఈ రోడ్డు చిన్నపాటి వర్షానికే మొత్తం బురదమయంగా మారి వాహనదారులు, పాదచారులు నడువలేని పరిస్థితి నెలకొంది. కనీసం పొలం పనులకు వెళ్లలేకుండా ఉంటుంది. రోడ్డు గురించి ఏ నాయకుడు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా రోడ్డు వేయాలని కోరుతూ ఒక పేపర్‌పై గ్రామస్తులు అంతా సంతకాలు చేసి అధికారులకు పంపారు.

పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో గురువులతో పూర్వ విద్యార్థులు

గరిడేపల్లి, అక్టోబర్ 15 : మండలంలోని కల్మల్‌చెర్వు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-2000 సంవత్సరంలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను, పాఠశాలతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు రావిరాల అంజయ్య, రంగారెడ్డి, వాచ్‌మన్ నర్సోజి, పూర్వ విద్యార్థులు దుర్గ, కల్పన,రాంబాబు, చంద్రయ్య, సంజీవ్, నాగశేఖర్, రవి, రాముడు, సైదులు, శ్రీను, నరేశ్, శ్యాసుందర్, నాగాచారి, శ్రీను పాల్గొన్నారు.

కారు ఢీకొని బాలుడు మృతి

బెక్కం శ్రీరాం (ఫైల్)

గరిడేపల్లి, అక్టోబర్ 15 : కారు ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని రాయినిగూడెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ – కోదాడ ప్రధాన రహదారిపై ఉదయం సమయంలో బెక్కం శ్రీరాం (11)ను స్కూల్ బస్సు ఎక్కించేందుకు తన అమ్మమ్మ వెంకటలక్ష్మితో కలిసి రోడ్డు దాటుతుండగా అదే సమయంలో గరిడేపల్లి నుంచి హుజూర్‌నగర్ వైపు వస్తున్న స్విఫ్ట్ కారు ఢీకొట్టింది. డ్రైవర్ తన కారును అజాగ్రత్తగా నడిపి శ్రీరామ్‌ను ఢీకొట్టడంతో బాలుడి తల, రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలుడిని హుజూర్‌నగర్‌లోని హాస్పిటల్‌కు, అక్కడి నుంచి కోదాడ హాస్పిటల్‌కు తరలించినా పరిస్థితి విషమించడంతో చనిపోయాడు. మృతి చెందిన బాలుడు మాజీ ఎంపీటీసీ బెక్కం అంజయ్య మనవడు. బాలుడి తండ్రి బెక్కం అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చలికంటి నరేశ్ తెలిపారు.

డయేరియా నివారణకు చర్యలు చేపట్టాలని వినతి

చింతలపాలెం, అక్టోబర్ 15 : డయేరియా నివారణకు చర్యలు చేపట్టాలని తాసీల్దార్ సురేందర్‌రెడ్డికి మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు మహబూబ్ అలీ వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో వైద్య సిబ్బందితో హెల్త్ క్యాంప్‌లు నిర్వహించాలని, వీధుల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించాలని, పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ దర్గపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తుంగతుర్తి : 9182777638

బకాయిలు చెల్లించే వరకూ కళాశాలలు మూత

● రెండో రోజూ కొనసాగిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నిరసన

తిరుమలగిరిలో ప్రగతి డిగ్రీ కళాశాలకు తాళం వేసి నిరసన తెలుపుతున్న ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, అధ్యాపకులు

సూర్యాపేట అర్బన్, అక్టోబర్ 15 : డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని తెలంగాణ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఈసీ మెంబర్ తీకుళ్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలో డిగ్రీ కళాశాల యాజమాన్యాలు, అధ్యాపకులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కళాశాలలకు ప్రభుత్వం రూ.20 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 17న బైక్ ర్యాలీ, 19న జిల్లా కేంద్రంలో నిరసన దీక్ష, 22న బీసీ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నామని చెప్పారు. మారం నాగేందర్‌రెడ్డి, సైదారావు, ధనుంజనాచారి, అశోక్, వెంకన్న, సైదిరెడ్డి, సాయి, మల్లేశ్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్ మెంట బకాయిలు వెంటనే విడుదల చేయాలి

నేరేడుచర్ల : నేరేడుచర్లలో అరబిందో డిగ్రీ కళాశాలలో మంగళవారం కూడా అధ్యాపకులు, యాజమాన్యం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీఎఫ్ చెల్లించకపోవడంతో కళాశాల నిర్వహణ భారంగా మారిందన్నారు. అధ్యాపకులు శ్రీనివాసచారి, వెంకటేశ్వర్లు, సైదిరెడ్డి, ఆంజనేయులు, సతీశ్, ప్రభాకర్, శ్రీధర్, నాగప్రసాద్, బాలకృష్ణ, రేణుక, కావ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల అరబిందో డిగ్రీ కళాశాలలో నిరసన వ్యక్తం చేస్తున అధ్యాపకులు

విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

తిరుమలగిరి : విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ప్రగతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగయ్య, కరస్పాండెంట్ కోట కొమురయ్య అన్నారు. మండల కేంద్రంలోని కళాశాల గేటుకు మంగళవారం వారు తాళం వేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని కోరారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో..

హుజూర్‌నగర్ : ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హుజూర్‌నగర్‌లోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలను బంద్ చేసి ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి : పీడీఎస్‌యూ

మాట్లాడుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అభిల్‌కుమార్

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 15 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అభిల్‌కుమార్ డిమాండ్ చేశారు. సూర్యాపేటలోని లెనిన్‌నగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో కొన్ని ప్రవేశ పరీక్షలు పూర్తయి విద్యార్థుల పై చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. పేద విద్యార్థులు అప్పులు చేసి సర్టిఫికెట్స్ తీసుకుంటుండగా మరో వైపు ఆయా కళాశాలల యాజమాన్యాలు అప్పులతో కళాశాలలు నడిపిస్తున్నాయని తెలిపారు. సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు విజయ్‌రెడ్డి, నగేశ్, వివేక్, సన్నీ, కుమారి, సాయిరామ్, రేణుక, పూజ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలకు తక్షణమే అద్దెలు చెల్లించాలి : ఎస్ఎఫ్ఐ

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 15 : ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో గురుకులాలకు భవన యజమానులు తాళం వేస్తున్నారని, వెంటనే ప్రభుత్వం అద్దె చెల్లించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దసరా సెలవుల అనంతరం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు బయటే ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, తుంగతుర్తి, హుజూర్‌నగర్, బెల్లంపల్లి, తాండూరు, వరంగల్, భూపాలపల్లి, తొర్రూర్, భువనగిరి రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల హాస్టళ్లకు భవన యజమానులు తాళాలు వేశారని తెలిపారు. ఓ పక్క ఇంటిగ్రేటెడ్ గురుకులాలు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం ప్రస్తుతం నడుస్తున్న గురుకులాల సమస్యలు పరిష్కరించడం లేదని పేర్కొన్నారు. తక్షణమే అద్దెలు చెల్లించాలని, లేకుంటే సమస్యలు మరింత తీవ్రతరమవుతాయని తెలిపారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు


కోదాడలో అబ్దుల్ కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, విద్యార్థులు

నేరేడుచర్ల, అక్టోబర్ 15 : భారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, భారత రత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మంగళవారం నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్ట మధు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్, వెంకటేశ్వర్‌రావు, జానకిరాములు, నరసింహారావు, మాధవి, అన్నపూర్ణ, నాగమణి, రాంమ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, సరస్వతి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : విజయాభవ ట్రస్టు, స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు, ఇరుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని గాంధీపార్కులో మంగళవారం అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి ట్రస్టు సభ్యులు, కళాశాల విద్యార్థులతో కలిసి నివాళులర్పించారు. స్వర్ణభారతి ట్రస్టు గౌరవ అధ్యక్షుడు, కలాం విగ్రహ ఫౌండర్, కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, స్వర్ణభారతి ట్రస్టు అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాస్‌రావు, ఇరుకుళ్ల ఫౌండేషన్ అధ్యక్షుడు ఇరుకుళ్ల చెన్నకేశవరావు, పందిరి సత్యనారాయణ, రాయపూడి వెంకట నారాయణ, పుల్లకాండం సాంబశివరావు, పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, గుడుగుంట్ల సాయి, పైడి మర్రి రామారావు, జగనీ ప్రసాద్, కాలంగి వెంకటేశ్వర్లు, వెంపటి వెంకటరమణ, శంకర్, రవికుమార్, కొత్త ఉపేందర్, కుక్కడపు శ్రీనివాస్‌రావు, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..

కోదాడ టౌన్ : కోదాడ పట్టణంలోని గాంధీ పార్కులో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, సీనియర్ నాయకులు పైడిమర్రి సత్తిబాబు నివాళులర్పించారు. ఇమ్రాన్‌ఖాన్, సుందర్‌బాబు, అబ్బు బకర్, నాగరాజు, చీమ శ్రీను, సిద్దల రాంబాబు, సంపత్ వెంకటేశ్ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల పరిధిలోని లాలితండాలో ఏపీజె అబ్దుల్ కలాం చిత్రపటానికి స్థానికులు పూలమాల వేసి నివాళులర్పించారు. బాలూనాయక్, రవీందర్‌నాయక్, గోపి, వెంకీ, మహేశ్, సైదులు, నరసింహ, కోటనాయక్, సక్కు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అబ్దుల్ కలాం చిత్రపటానికి ప్రిన్సిపాల్ రాజమోహన్‌రావు నివాళులర్పించారు. అధ్యాపకులు పుల్లయ్య, గణేశ్, దయాకర్, నాగేశ్వర్‌రావు, సిబ్బంది భూమయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్‌లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

స్కూటీని ఢీకొట్టిన డీసీఎం..యువతి దుర్మరణం

కోదాడ రూరల్, అక్టోబర్15 : జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న డీసీఎం స్కూటీని ఢీకొట్టిన సంఘటనలో ఓ యువతి మృతి చెందిన సంఘటన సోమవారం కోదాడ పట్టణంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధి ఉత్తమ్ పద్మావతి నగర్‌కు చెందిన పి. నాగజ్యోతి(18) తన స్కూటీపై 65వ నంబర్ జాతీయ రహదారిపై వ్యతిరేక దిశలో విజయవాడ రోడ్డు వైపు వెళ్తుండగా హుజూర్‌నగర్ ఫ్లైఓవర్ సమీపంలో విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం స్కూటీని వేగంగా ఢీకొట్టింది. తీవ్రగాయాలైన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి తల్లి కవిత ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ రంజిత్‌రెడ్డి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోదండ రామాలయంలో దొంగతనానికి యత్నం

నేరడుచర్ల, అక్టోబర్ 15 : పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి దొంగతనానికి యత్నించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి వాచ్‌మన్ ఆలయానికి ఉన్న రెండు గేట్లకు తాళం వేసి పక్కనే ఉన్న గదిలో నిద్రించడాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తి ప్రహరీ దూకి దొంగతనానికి పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం ఆలయ పూజారి ఆశిష్ ఆలయానికి వచ్చి తలుపు తీయబోగా దొంగతన యత్నం జరిగినట్లు గమనించి ఆలయ కమిటీకి సమాచారం ఇచ్చాడు. తాము వెళ్లి పరిశీలించగా ఆలయ ప్రధాన ద్వారానికి బేడం పగుల గొట్టి తాళాన్ని తీసుకెళ్లినట్లు గుర్తించాం. ఆలయంలో ఎలాంటి వస్తువులు అపహరణకు గురి కాలేదు. దీనిపై పోలీసులకు సమాచారం అందించాం.

నిధుల దుర్వినియోగం అవాస్తవం

● మాజీ సర్పంచ్ సైదేశ్వర్‌రావు

మేళ్లచెర్వు, అక్టోబర్ 15 : మండల పరిధిలోని రామాపురంలో 2016-17 కాలంలో అంగన్‌వాడీ బిల్డింగ్ నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగమయ్యాయనేది అవాస్తమని నాటి సర్పంచ్ కొట్టె సైదేశ్వర్‌రావు మంగళవారం ఓ ప్రకటనలో ఖండించారు. తన పదవీ కాలంలో తక్కువ నిధులతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేని కొందరు ప్రజా వాణిలో నిధుల దుర్వినియోగం అయ్యాయంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆరోపణలు చేసినవారు నిరూపించలేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.

అటవీ ప్రాంతానికి కోతుల తరలింపు

గరిడేపల్లి, అక్టోబర్ 15 : మండలంలోని సర్వారం గ్రామంలో యువత సహాయంతో మంగళవారం కోతులను పట్టి అడవికి తరలించారు. కొంతకాలంగా గ్రామంలో కోతుల బెడద చాలా తీవ్రంగా ఉంది. పంట పొలాలను నాశనం చేయడంతో పాటు మనుషులపై దాడులు చేస్తున్నాయి. గ్రామంలోని యువత స్పందించి సొంత ఖర్చులతో కోతులను పట్టే వారిని పిలిపించి బోన్‌లో బంధించి అడవి ప్రాంతానికి తరలించారు.

లక్ష్మీ నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, అక్టోబర్ 15 : మండల పరిధిలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారి నిత్య కల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేసి పట్టు వస్త్రాలతో అలంకరించారు. పూజా కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం

కోదాడటౌన్, అక్టోబర్ 15 : కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, ఆలయ సెక్రటరీ తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, చారి, వంశీకృష్ణ పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో

అనంతగిరి : మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో మంగళవారం భక్తులు, దీక్షాపరులకు అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు దేవాలయంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ వాసు, వీరయ్య, మహాలక్ష్మయ్య, గోపాలకృష్ణ, కోటయ్య, గోళ్ల పున్నయ్య, ఉపేందర్, శ్రీను పాల్గొన్నారు.

గురుకుల భవనాలకు వెంటనే అద్దె చెల్లించాలి

● జిల్లాలో మూడు మైనారిటీ గురుకులాలకు తాళం వేసిన భవనం యజమానులు

తుంగతుర్తిలో మైనారిటీ గురుకుల పాఠశాలకు తాళం వేస్తున్న భవన యజమాని

హుజూర్‌నగర్, అక్టోబర్ 15 : హుజూర్‌నగర్‌లో మైనారిటీ గురుకుల పాఠశాల భవనానికి మంగళవారం యాజమానులు తాళం వేశారు. పాఠశాలకు తాళం వేయడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు చెట్టు కిందనే కాలక్షేపం చేశారు. ఈ సందర్భంగా వారు మీడియా మాట్లాడుతూ ప్రభుత్వం 13 నెలల నుంచి తమకు రావాల్సిన అద్దె చెల్లించకుండా కాలయాపన చేస్తుందన్నారు. బ్యాంకు రుణాల ద్వారా కొనుగోలు చేసిన భవనానికి ప్రతి నెలా బిల్లు చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులతో తీవ్రంగా ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరగా భవన యజమానుల సమస్యను పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలుపడంతో పాఠశాలకు తాళం తీశారు.

కోదాడలోని మైనారిటీ గురుకుల పాఠశాలకు తాళం వేయడంతో బయట వేసి చూస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలకు మంగళవారం భవన యజమాని తాళం వేశారు. సెలవులు ముగించుకొని పాఠశాల విధులకు హాజరయ్యేందుకు వచ్చిన ప్రిన్సిపాల్ ఉమా రెడ్డితోపాటు అధ్యాపక సిబ్బందిని పాఠశాల భవన యజమాని లోనికి వెళ్లనివ్వలేదు. దీంతో వారంతా పాఠశాల ముందు రోడ్డుపైనే పడిగాపులు కాశారు. ఈ సందర్భంగా భవన యజమాని బత్తుల లాలయ్య మాట్లాడుతూ ఏడాదికాలంగా భవనం అద్దె బకాయిలు చెల్లించడం లేదని, ప్రతి నెలా అద్దె బకాయిలు చెల్లించాలని రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని తెలిపారు. విసిగి భవనానికి తాళం వేశామని, బకాయిలు చెల్లిస్తేనే తాళం తీస్తామని ఆయన చెప్పారు.

కోదాడ టౌన్ : ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో కోదాడలోని మైనారిటీ గురుకుల పాఠశాలకు భవన యాజమాని తాళం వేశారు. దసరా సెలవుల అనంతరం పాఠశాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు రాగా అప్పటికే తాళం వేశారు. అక్కడ భవన యజమాని తాళం వేసిందో వివరిస్తూ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. దాంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు కొద్ది సేపు చూసి వెనక్కి వెళ్లిపోయారు.

హుజూర్‌నగర్ మైనారిటీ గురుకులం వద్ద చెట్టు కింద కూర్చున్న ఉపాధ్యాయులు

అధిక ధరలకు వ్యతిరేకంగా 17నుంచి ఆందోళనలు

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 15 : దేశ వ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా ఈ నెల 17నుంచి 28వరకు నిర్వహించే దేశ వ్యాప్త ఆందోళనలను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేటలోని ఎంవీఎన్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర